RNI NO: APTEL/26/A7631

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 01 | సంచిక : 11 | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, | పేజీలు : 4 | వెల రూ. 2 | గురువారం -17 - సెప్టెంబర్ - 2026

3ublished From : Anatapuram circulated by YSR Kadapa I Kurnool I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

## లొంగేది లేదు.. సుప్రీం లీడర్ బతికే ఉన్నారు

- అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తేల్చిచెప్పారు.
- అదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, ఆయన తన విధులను కొనసాగిస్తున్నారని సంచలన ప్రకటన చేశారు.



అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తేల్చిచెప్పారు. అదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, మిగతా 2లో

## రూ. 12,300 కోట్ల సీఎం విజయ్ డీల్ : 9 వేల ఉద్యోగాలు

- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బ్రిటన్ పర్యటన: రూ. 12,300 కోట్ల పెట్టుబడులు
- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా నాలుగు కీలక పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేశారు.




చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా నాలుగు కీలక పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచారం ప్రకారం, ఈ ఒప్పందాల విలువ దాదాపు మిగతా 2లో

### చిన్న శ్రీను రాకతో ఉత్తరాంధ్రలో
## టీడీపీ మరింత బలపడింది



- ఇటీవల టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను
- మంత్రి కొండపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీను
- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్న శ్రీను
- వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చేరికతో ఉత్తరాంధ్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) చేరికతో ఉత్తరాంధ్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. కొండపల్లిని మజ్జి శ్రీనివాసరావు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంటేడ శ్రీదేవి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు సాదర స్వాగతం పలికారు. మిగతా 2లో

### ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో సీఎం రేవంత్ భేటీ..
## మూసీపై కీలక చర్చలు

- అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు.
- 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది.
- అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం.
- అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు.
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.
- మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

**మూసీ నది పునరుజ్జీవం కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం**



అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రస్తుతం ఉన్న మిగతా 2లో

## 22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది



- లక్షలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బంది పడుతున్నారన్న రఘునందన్ రావు
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సమాధానం దాటవేశారని విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లే రాజకీయాలు చేస్తోందని మండిపాటు

తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మిగతా 2లో

### డీఎస్సీ అక్రమాలపై చంద్రబాబుకు
## వైఎస్ జగన్ మరోసారి ప్రశ్నలు

**దేశ భవిష్యత్తును నిర్మించేది ఇంజనీర్లే: వైఎస్ జగన్**

- ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.
- ఇంజనీరింగ్ అంటే కేవలం భవనాలు, రహదారులు, వంతెనలు నిర్మించడం మాత్రమే కాదని.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ దేశ భవిష్యత్తును నిర్మించడమని అన్నారాయన.



ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంజనీరింగ్ అంటే కేవలం భవనాలు, రహదారులు, మిగతా 2లో

## నా పీఆర్‌ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు



కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువ చేస్తున్నారు.. పోలీసులపై కేటీఆర్ ఫైర్

సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్

పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్

హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్‌ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై మిగతా 2లో

### ఈ అద్భుత విజయం ఆంధ్రప్రదేశ్ క్రీడా ఖ్యాతిని
## ప్రపంచస్థాయికి తీసుకెళ్లింది

**దేశ కీర్తిని మరింత పెంచాలి**

- జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకూ విస్తరించిన బోడెన్సీ సరస్సులో ఏకంగా 12 కిలోమీటర్ల దూరాన్ని వెట్‌సూట్ లేకుండా ఈదుతూ ప్రపంచ రికార్డు సృష్టించారు.
- ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డును నమోదు చేసిన గణేష్ మాస్టర్‌కు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.



పారా స్విమ్మింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బలగ గణేష్ మాస్టర్ అరుదైన ఘనత సాధించారు. జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకూ విస్తరించిన బోడెన్సీ సరస్సులో ఏకంగా 12 కిలోమీటర్ల దూరాన్ని వెట్‌సూట్ లేకుండా ఈదుతూ ప్రపంచ రికార్డు సృష్టించారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డును నమోదు చేసిన గణేష్ మాస్టర్‌కు మిగతా 2లో

## దేశ నిర్మాణంలో ఆయన సేవలు చిరస్మరణీయం



- సర్ ఎం. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి
- విశ్వేశ్వరయ్య జీవితం స్ఫూర్తిదాయకం
- ఇంజినీర్ల సేవలు దేశ ప్రగతికి కీలకం
- మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మిగతా 2లో

### ప్రభుత్వంపై బురద జల్లేందుకు
## అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయి

- ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్
- నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో సర్కార్ కీలక నిర్ణయం
- రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ
- జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి
- రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ
- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.
- ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది.

**జీవో నెం.9 మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ మేరకు నిబంధనలకు మిగతా 2లో

## మాజీ మంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం



- ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం విశాఖ నివాసంలో కన్నుమూశారు.
- ఏలూరు నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గిన ఆయన.. వైఎస్సార్‌సీపీ హయాంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పని చేసిన సంగతి తెలిసిందే.

ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం మిగతా 2లో

## యోగివేమన వర్సిటీలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

### ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డితో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి



కడప జిల్లా మహి న్యూస్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కడప యోగివేమన విశ్వవిద్యాలయంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు పుత్త చైతన్య రెడ్డితో కలిసి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, విద్యార్థులు, నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వినాయక చవితి వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో తెలుగునాడు విద్యార్థి సమాఖ్య, తెలుగు యువత నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుజాతకు సన్మానం




రాయచోటి, మహిన్యూస్ సెప్టెంబరు 16 : రామాపురం మండల పరిధిలోని బీసీకాలనీలోని ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తున్న పులుపుతూరి సుజాతను మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణుడు, జయచంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుశ్రుతి నాయక్ ఘనంగా సన్మానించారు. విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న వారికి పాఠశాల పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలిపాడు. మరొక మండల విద్యాశాఖ అధికారి జయచంద్ర మాట్లాడుతూ ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు నిరంతర శ్రమ, పట్టుదల వల్ల ఈ అవార్డు దక్కిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్స్రుతి నాయక్ మాట్లాడుతూ మా పాఠశాలకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం నాకు ఎంతో గర్వకారణంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ యు ఎస్ రామచంద్ర మాట్లాడుతూ గ్రామంలో గల ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులను కూడా ఈ 2027 అకాడమిక్ సంవత్సరానికి ఈ పాఠశాలలో చేర్పవలసిందిగా తల్లిదండ్రుల కమిటీకి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్టీయు నాయకులు గోపి, మధుసూదన్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 19న కడపలో 5కే రెడ్ రన్

### హెచ్ఐవీ, ఎయిడ్స్, లైంగిక వ్యాధులపై అవగాహన కోసం నిర్వహణ




కడప జిల్లా, మహి న్యూస్ తేదీ: 16-09-2026: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్, లైంగిక వ్యాధులపై యువతలో అవగాహన కల్పించేందుకు 5కే రెడ్ రన్ నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 19న ఉదయం 5.30 గంటలకు కడప నగరంలోని కోటిరెడ్డి సర్కిల్ నుంచి 5కే రెడ్ రన్ ప్రారంభమై జీహెచ్ఎం కళాశాల మైదానం వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు చెందిన 17 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు పాల్గొననున్నారు. రెడ్ రన్‌లో పాల్గొనే యువకులకు మొదటి బహుమతిగా రూ.10,000, రెండో బహుమతిగా రూ.7,000 అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎంపికైన విజేతలను సెప్టెంబర్ 29న నిర్వహించే కార్యక్రమంలో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ అధికారుల ద్వారా గూగుల్ ఫారం లింక్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వైవీయూ డాక్టర్ సుబ్బయ్య (9493372743), డాక్టర్ పి. నాగరాజు (9052038569), జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సంబంధిత అధికారులు, పి.వి. ప్రసాద్ (9995550368)ను సంప్రదించాలని కోరారు.

## జిల్లాలో పరిశ్రమల స్థాపనను మరింతగా ప్రోత్సహించేలా పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు.



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 16: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బుధవారం కలెక్టరేట్ లోని ఇన్వెస్ట్ కడప బ్లాక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బ్లాక్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పెట్టుబడిదారులకు అందిస్తున్న సేవలు, వివిధ పారిశ్రామిక ప్రతిపాదనల పురోగతిని ఆయన పరిశీలించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణాన్ని కల్పించడంతో పాటు, పెట్టుబడిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ అనుమతులు, శాఖల సమన్వయంతో అందుతున్న సేవలపై కలెక్టర్ సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పెట్టుబడిదారులను మరింతగా ప్రోత్సహించేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసి, స్థానికంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ కడప ద్వారా జిల్లాకు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు చేపడుతున్న చర్యలను మరింత విస్తృతం చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సమగ్ర సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ ఇర్విన్, ఇన్వెస్ట్ కడప సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హోటళ్లు, రెస్టారెంట్లలో తప్పనిసరి సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదు..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వినియోగదారుల ఇష్ట ప్రకారమే చెల్లింపు ఉండాలి



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 16: హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు తదితర సంస్థల్లో వినియోగదారుల నుంచి తప్పనిసరిగా సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదని.. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ జారీ చేసిన నిబంధనలను సంబంధిత సంస్థలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచించారు. 2022 జూలై 4న కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ హోటళ్లు, రెస్టారెంట్లలో సర్వీస్ ఛార్జీ వసూలుకు సంబంధించి స్పష్టమైన నిబంధనలు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. సర్వీస్ ఛార్జీకి సంబంధించిన నిబంధనలపై హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌ల నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను కేంద్రం కోరిందని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. వినియోగదారులపై అనవసరమైన రుసుములు వేయకుండా, బిల్లింగ్‌లో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లు తమ బిల్లుల్లో సర్వీస్ ఛార్జీని ముందుగానే కలిపి వసూలు చేయరాదని తెలిపారు. వినియోగదారుడు స్వచ్ఛందంగా చెల్లిస్తే తప్ప, సర్వీస్ ఛార్జీని తప్పనిసరి చేయకూడదన్నారు. సర్వీస్ ఛార్జీ పేరుతో కాకుండా ఇతర పేర్లతో వసూలు చేసినా, అది సర్వీస్ ఛార్జీ కిందకే వస్తుందని తెలిపారు. సర్వీస్ ఛార్జీ చెల్లించలేదనే కారణంతో వినియోగదారుడిని హోటల్ లేదా రెస్టారెంట్‌లోకి అనుమతించకుండా ఉండటం, సేవలు అందించకపోవడం వంటి చర్యలకు పాల్పడరాదని స్పష్టం చేశారు. వినియోగదారుడు ఏ సేవకు ఎంత చెల్లించాలో బిల్లులో స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే సర్వీస్ ఛార్జీకి బదులుగా 'సిబ్బంది సంక్షేమ రుసుము', 'ఉద్యోగుల సంక్షేమ రుసుము', 'సర్వీస్ ఫీజు', 'హాస్పిటాలిటీ ఛార్జీ' వంటి పేర్లు పెట్టి తప్పనిసరిగా డబ్బు వసూలు చేసినా, దానిని సర్వీస్ ఛార్జీగానే పరిగణిస్తామని తెలిపారు. పేరు మార్చినంత మాత్రాన నిబంధనల నుంచి తప్పించుకునే అవకాశం లేదన్నారు. సర్వీస్ ఛార్జీని ఆహార బిల్లులో కలిపి, దానిపై వస్తు సేవల పన్ను విధించకూడదని కూడా నిబంధనల్లో స్పష్టం చేసినట్లు తెలిపారు. వినియోగదారులు తమకు ఇచ్చే బిల్లును జాగ్రత్తగా పరిశీలించాలని, అదనంగా ఏదైనా రుసుము వసూలు చేస్తున్నారా లేదా అన్నది గమనించాలని సూచించారు. వినియోగదారుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు నిబంధనలను పాటిస్తూ వినియోగదారులకు స్పష్టమైన బిల్లులు ఇవ్వాలని, ఎలాంటి బలవంతపు సర్వీస్ ఛార్జీ వసూలు చేయరాదని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు.

## పరిశుభ్రమైన జిల్లా మనందరి లక్ష్యం

# స్వచ్ఛతే సేవ!...



మదనపల్లె, మహి న్యూస్, సెప్టెంబర్ 16: స్వచ్ఛతే సేవ!...పరిశుభ్రమైన జిల్లా మనందరి లక్ష్యం కావాలి. జిల్లాలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం మదనపల్లె కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక రూపొందించి, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలతో పాటు అన్ని గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ఐదు ప్రధాన అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు

పరిశుభ్రత లక్ష్య ప్రాంతాల రూపాంతరం : చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి.

స్వచ్ఛ పాఠశాల: పాఠశాలల్లో పరిశుభ్రత, పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి.

సఫాయి మిత్ర సురక్ష: పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

స్వచ్ఛత కోసం ప్రజల భాగస్వామ్యం: ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వివిధ సంఘాలను భాగస్వామ్యం చేసి స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి.

స్వచ్ఛతా సే సమృద్ధి -- వ్యర్థాల నుంచి సంపద: వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించడం, వాటి ద్వారా ఆర్థిక విలువను సృష్టించడం, వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలి.

### సెప్టెంబర్ 17న ప్రజల భాగస్వామ్యంతో ప్రారంభం

ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు వివిధ స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహించాలని, కార్యక్రమాల అమలును అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛతే సేవ.. పరిశుభ్రమైన జిల్లా మనందరి బాధ్యత అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఈ సందర్భంగా 17న ప్రజలు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని, దీపం వెలిగించి స్వచ్ఛత కోసం సంకల్పం తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మదనపల్లె, బి కొత్తకోట, పుంగనూరు మున్సిపల్ కమిషనర్లు ప్రమీల, రమాదేవి మధుసూదన్ రెడ్డి, డిపిఓ రాధమ్మ, మున్సిపల్, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువపై రైతులకు అధికారిక హెచ్చరిక

### కాలువకు గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం, నీటిని అనధికారికంగా మళ్లించడం నిషేధం

గాలివీడు:సెప్టెంబర్16(మహి న్యూస్ ): వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరారు. కాలువ గట్లకు నష్టం కలిగించడం, గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం లేదా అనుమతి లేకుండా నీటిని మళ్లించడం వంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రైతులు తమ పొలాలకు నీటిని మళ్లించుకునే క్రమంలో కాలువ గట్లను తవ్వడం, పైపులు ఏర్పాటు చేయడం, తాత్కాలిక అడ్డంకులు నిర్మించడం వంటి చర్యలకు పాల్పడకూడదని సూచించారు. ఇలాంటి చర్యల వల్ల కాలువ నిర్మాణానికి నష్టం కలగడంతో పాటు నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దిగువ ప్రాంతాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.

### భారీ యంత్రాలతో కాలువ గట్లపై పనులు వద్దు

కాలువ గట్లపై లేదా కాలువకు సమీపంలో జేసీబీలు, ట్రాక్టర్లు, ఇతర భారీ యంత్రాలతో పనులు చేపట్టేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. కాలువ గట్లను బలహీనపరిచే విధంగా మట్టి తవ్వకాలు, నిర్మాణ పనులు చేపట్టకూడదన్నారు.

సమస్య కనిపిస్తే అధికారులకు సమాచారం అందచేసి సహకరించాలని కోరారు.

కాలువలో గండి, లీకేజీ, గట్టు దెబ్బతినడం, నీటి ప్రవాహానికి అడ్డంకి లేదా అనధికారికంగా నీటిని మళ్లించడం వంటి ఘటనలు కనిపిస్తే రైతులు వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.



నీటి పంపిణీ విషయంలో రైతులు పరస్పరం సహకరించుకోవాలని, అధికారుల సూచనలు మరియు నీటి విడుదల షెడ్యూల్‌కు అనుగుణంగా సాగునీటిని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు. సమస్యలు తలెత్తినప్పుడు స్వయంగా కాలువ నిర్మాణాన్ని మార్చకుండ అధికారులకు తెలియచేయండి అన్నార్ను

గాలివీడు:సెప్టెంబర్16(మహి న్యూస్ ):

### కాలువకు గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం, నీటిని అనధికారికంగా మళ్లించడం నిషేధం

వెలిగల్లు ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా సాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరారు. కాలువ గట్లకు నష్టం కలిగించడం, గండ్లు కొట్టడం, రంధ్రాలు చేయడం లేదా అనుమతి లేకుండా నీటిని మళ్లించడం వంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. రైతులు తమ పొలాలకు నీటిని మళ్లించుకునే క్రమంలో కాలువ గట్లను తవ్వడం, పైపులు ఏర్పాటు చేయడం, తాత్కాలిక అడ్డంకులు నిర్మించడం వంటి చర్యలకు పాల్పడకూడదని సూచించారు. ఇలాంటి చర్యల వల్ల కాలువ నిర్మాణానికి నష్టం కలగడంతో పాటు నీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దిగువ ప్రాంతాల రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.

### భారీ యంత్రాలతో కాలువ గట్లపై పనులు వద్దు

కాలువ గట్లపై లేదా కాలువకు సమీపంలో జేసీబీలు, ట్రాక్టర్లు, ఇతర భారీ యంత్రాలతో పనులు చేపట్టేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. కాలువ గట్లను బలహీనపరిచే విధంగా మట్టి తవ్వకాలు, నిర్మాణ పనులు చేపట్టకూడదన్నారు. సమస్య కనిపిస్తే అధికారులకు సమాచారం అందచేసి సహకరించాలని కోరారు. కాలువలో గండి, లీకేజీ, గట్టు దెబ్బతినడం, నీటి ప్రవాహానికి అడ్డంకి లేదా అనధికారికంగా నీటిని మళ్లించడం వంటి ఘటనలు కనిపిస్తే రైతులు వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. నీటి పంపిణీ విషయంలో రైతులు పరస్పరం సహకరించుకోవాలని, అధికారుల సూచనలు మరియు నీటి విడుదల షెడ్యూల్‌కు అనుగుణంగా సాగునీటిని వినియోగించుకోవాలని అధికారులు తెలిపారు. సమస్యలు తలెత్తినప్పుడు స్వయంగా కాలువ నిర్మాణాన్ని మార్చకుండ అధికారులకు తెలియచేయండి అన్నారు.

## పెద్దూరులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరం

### గాలివీడు పట్టణంలోకి 1, 2, 3 పోలింగ్ కేంద్రాలను మార్చాలని బీజేపీ నాయకుల విజ్ఞప్తి

గాలివీడు:సెప్టెంబర్16(మహి న్యూస్ ): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా గాలివీడు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గాలివీడు పెద్దూరులోని ఉర్దూ పాఠశాలలో 1, 2, 3 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంపై బీజేపీ సీనియర్ నాయకులు రేవనూరు రాజకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు చిరసాని హరినాథ్‌రెడ్డి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో దిబ్బల బడి, బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలతో పాటు చక్కవాండ్లపల్లె పాఠశాలలు అందుబాటులో ఉన్నప్పటికీ పెద్దూరు ఉర్దూ పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఎందుకని వారు ప్రశ్నించారు. పెద్దూరులో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల గాలివీడు పట్టణ ప్రజలకు ఓటు వేసేందుకు దూరం పెరిగి, ఓటింగ్‌పై ఆసక్తి తగ్గే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని గాలివీడులోని 1, 2, 3 పోలింగ్ కేంద్రాలను తిరిగి గాలివీడు పట్టణ పరిధిలోకి మార్చాలని ఎంపీడీవో దామోదర్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు ఉల్లితుల ప్రసాద్, అంగడి శ్రీనివాసులు, కోశాధికారి సురేంద్ర, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పార్నపల్లి రమేష్, పసుపులేటి మణికుమార్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

RNI : APTEL/25/A0108
మహి న్యూస్
www.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
అనంతపురం జిల్లా - శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 17 - సెప్టెంబర్ - 2026

## సెప్టెంబర్ 17వ తేదీ సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటా 'ఆశీర్వాద దీపం'

పుట్టపర్తి, మహి న్యూస్, సెప్టెంబర్ 16: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17వ తేదీ సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటా 'ఆశీర్వాద దీపం' కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిస్తున్నాము. దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలబెట్టాలనే సంకల్పంతో, సుమారు 25 ఏళ్ల ప్రజా జీవితంలో ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ అందించిన సేవలను, నీతివంతమైన మరియు పారదర్శకమైన పాలనను స్మరించుకుంటూ ఆయనకు మన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేద్దాం. ప్రతి కుటుంబం తమ ఇంటి వద్ద దీపం వెలిగించి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నాము. ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. యస్. విష్ణువర్ధన్ రెడ్డి -బీజేపీ జాతీయ పార్టీ విభాగాల సహ సమన్వయకర్త

## నవోదయలో 9, 11వ తరగతుల ప్రవేశాలకు దరఖాస్తులు



### ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరి

శ్రీకాకుళం, మహి న్యూస్, సెప్టెంబర్ 16: నవోదయ స్కూల్ లో 9, 11వ తరగతుల్లో ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్, 30 2026 ముగియనున్న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ 2027 ఏప్రిల్ 10న లేటరల్ ఎంట్రీ సెలక్షన్ టెస్ట్, సెప్టెంబర్ 16, 2026 జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2027--28 విద్యా సంవత్సరానికి 9, 11వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నిర్వహించే లేటరల్ ఎంట్రీ సెలక్షన్ టెస్ట్ (రాజుూ)-2027కు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నవోదయ విద్యాలయ సమితి, హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం డిప్యూటీ కమిషనర్ కార్యాలయం సమాచారం మేరకు లేటరల్ ఎంట్రీ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులకు సెప్టెంబర్ 30, 2026 చివరి తేదీ అని, ప్రవేశ పరీక్షను 2027 ఏప్రిల్ 10వ తేదీ (శనివారం) నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక విద్యను అందించాలనే లక్ష్యంతో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలో జవహర్ నవోదయ విద్యాలయాలు పనిచేస్తున్నట్లు వివరించారు. 9, 11వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను లేటరల్ ఎంట్రీ సెలక్షన్ టెస్ట్ ద్వారా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 9వ తరగతికి: ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్‌రి] (https://cbseitms. nic.in/2026/nvsix_9 11వ తరగతికి: ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్‌రి (https://cbseitms. nic.in/2026/nvsxi_11 అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సెప్టెంబర్ 30, 2026 లోగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఈ ప్రవేశ అవకాశంపై విస్తృత అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులు, పాఠశాలల యాజమాన్యాలను కోరారు. ప్రవేశ పరీక్ష, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను జవహర్ నవోదయ విద్యాలయ సమితి అధికారిక వెబ్‌సైట్‌రి (https://navodaya.gov.in) ద్వారా తెలుసుకోవచ్చని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## స్వయం ఉపాధి వైపు మహిళలు అడుగులేయాలి

శ్రీకాకుళం, మహి న్యూస్, సెప్టెంబర్ 16: విద్యార్థినులు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి పుట్టగొడుగుల సాగు ఎంతగానో ఉపయోగపడుతుందని శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సూర్యచంద్రరావు స్పష్టం చేశారు. కళాశాలలో పీఎం ఉషా సహకారంతో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 15 రోజుల పుట్టగొడుగుల సాగు శిక్షణా కార్యక్రమ ముగింపు సమావేశం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు ఇటువంటి సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని ఆర్థికంగా స్థిరపడాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థినులకు పుట్టగొడుగుల సాగు, నిర్వహణ, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ విధానాలపై సైద్ధాంతిక, ప్రాయోగిక శిక్షణ అందించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. అనంతరం కోర్సు పూర్తి చేసిన విద్యార్థినులకు ధ్రువపత్రాలను అందజేశారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి శ్రీమతి ఎస్. రుద్రమ రాణి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న జిల్లాలో విశ్వకర్మ జయంతి కార్యక్రమం నిర్వహణ..

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ, మహి న్యూస్, సెప్టెంబర్ 16: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 17న జిల్లాలో విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ విశ్వకర్మ గొప్పతనాన్ని గుర్తించి, విశ్వబ్రాహ్మణుల అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఈ నెల 17 గురువారం ఉదయం 10 గం.ల కు కాకినాడ కలెక్టరేట్ లో ప్రజా ప్రతినిధితో కలిసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించ నున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

## భారత నౌకను ఢీకొట్టిన పాక్ నౌక

ఢిల్లీ: అరేబియా సముద్రంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పాకిస్థాన్ నౌకాదళానికి చెందిన ఓ నౌక భారత నౌకను ఢీకొట్టింది. దీంతో భారత్ దీనిపై తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనకు సంబంధించి పాకిస్థాన్ దౌత్యవేత్తతో తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. పాకిస్థాన్ నౌకాదళ ప్రవర్తన ఆమోదయోగ్యం కానిదిగా ఉందని వృత్తిపరమైన ప్రమాణాలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. ఈ ఘటనపై పాకిస్థాన్ తాత్కాలిక రాయబారి సాద్ అహ్మద్ వరిచ్‌తో భారత విదేశాంగ శాఖ పలు అంశాలను ప్రస్తావించింది. పాకిస్థాన్ నౌకాదళం వ్యవహరించిన తీరు 1991లో భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన పరస్పర ఒప్పందంలోని ఆర్టికల్ 10కు పూర్తిగా విరుద్ధంగా ఉందని పేర్కొంది. "ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా అన్ని సైనిక యూనిట్లు తగిన జాగ్రత్తలు పాటించాలి. ఇరు దేశాల మధ్య అమల్లో ఉన్న సంబంధిత ఒప్పందాల నిబంధనలను గౌరవించాలి" అని తెలిపింది. భారత్ వ్యక్తం చేసిన ఈ సందేశాన్ని పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖకు కూడా తెలియజేయాలని పాక్ దౌత్యవేత్తను ఆదేశించింది.

ఎలా జరిగింది

ఈ ఘటన సెప్టెంబర్ 15 ఒమన్‌కు తూర్పుగా సుమారు 220 కిలోమీటర్ల దూరంలో జరిగింది. ఉత్తర అరేబియా సముద్రంలో సాధారణ నిఘా విధుల్లో ఉన్న భారత నౌకాదళానికి చెందిన ఓ ఫ్రంట్‌లైన్ యుద్ధనౌకకు పాకిస్థాన్ నౌకాదళ నౌక సమీపంగా వచ్చింది. అనంతరం ఢీకొట్టింది. నౌకను నడపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం కారణంగానే రెండు నౌకలు ఢీకొన్నాయని అధికారులు పేర్కొన్నారు. అయితే ఈ ఘటనలో ఎటువంటి ?ప్రమాదం జరగలేదని తెలిపారు అయితే కేవలం నౌకలు ఢీకొట్టడం మాత్రమే కాకుండా అంతర్జాతీయ జలాల్లో సైనిక నౌకలు వ్యవహరించే సమయంలో పాటించాల్సిన భద్రత, జాగ్రత్తలు, భారత్-పాకిస్థాన్ మధ్య ఉన్న సంబంధిత ఒప్పందాల నిబంధనలను పాటించాల్సిన అవసరాన్ని భారత్ ప్రస్తావించింది. ముఖ్యంగా, 1991 నాటి భారత్-పాకిస్థాన్ ఒప్పందంలోని ఆర్టికల్ 10ను పాకిస్థాన్ నౌకాదళ నౌక ప్రవర్తన ఉల్లంఘించిందని భారత ప్రభుత్వం పేర్కొంది. ఈ ఘటన పునరావృతం కాకుండా ఇరు దేశాల సైనిక యూనిట్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరస్పరం కుదుర్చుకున్న ఒప్పందాలను గౌరవించాలని భారత్ స్పష్టం చేసింది.

## చర్చకు పొంగులేటి వస్తారా?.. లేక సీఎం రేవంత్ వస్తారా?: హరీష్ సవాల్

హైదరాబాద్: తమ హయాంలో భూముల రిజిస్ట్రేషన్లు ఆగాయని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు సవాల్ విసిరారు. తనతో చర్చకు మంత్రి పొంగులేటి వస్తారా?, లేక సీఎం రేవంతే వస్తారో? తేల్చుకోవాలని చాలెంజ్ చేశారు. తాము ప్రభుత్వం అవినీతి మీద ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారని ధ్వజమెత్తారు హరీష్‌రావు. ఈరోజు(బుధవారం, సెప్టెంబర్ 16వ తేదీ) తెలంగాణ భవన్ నుంచి మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు.. ఎన్నికల అఫడవిట్‌లో చూపించనవే సభలో రేవంత్‌రెడ్డి చెప్పారని హరీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. బీఆర్ఎస్ హయాంలో రిజిస్ట్రేషన్లు ఆగాయంటే తన ముక్కును నేలకు రాస్తానన్నారు. భూభారతిలో 9, 200 మంది భూములు మరొకరికి మారాయని ఆరోపించారు హరీష్, భూభారతి స్కామ్ మీద సిట్టింగ్ జడ్జితో విచారణ ఎందుకు జరిపించరు? అని ప్రశ్నించిన హరీష్,, భూభారతి కాదు.. భూహారతి అంటూ ఎద్దేవా చేశారు.

## దానం నాగేందర్ అనర్హత పిటిషన్ తీర్పు వాయిదా

హైదరాబాద్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. తీర్పును శుక్రవారానికి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. కాగా బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్.. కాంగ్రెస్‌లో చేరారని ఆయనపై అనర్హత వేటు వేయాలని కోరుతూ స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ అంశంపై విచారణ చేపట్టిన స్పీకర్ (ట్రిబ్యునల్ చైర్మన్ హోదాలో).. చట్టపరంగా ఆయన పార్టీ మారలేదంటూ తీర్పునిచ్చారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది.

## వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పారదర్శక సేవలు అందించాలి

కాకినాడ, మహి న్యూస్, సెప్టెంబర్ 16: ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెంచి, ఏ ఒక్క లబ్ధిదారుడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా,వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులనుఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఇటీవల జరిగిన 8వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో భాగంగా రెండవ రోజు నిర్వహించిన కార్యక్రమాల ముఖ్యాంశాలపై జిల్లా స్థాయి అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ సమగ్ర అవగాహన కల్పించారు.



### ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....

రానున్న సోమవారం నుంచి జిల్లాలోని అన్ని కార్యాలయాల్లో ఫైళ్లను ఈ-ఆఫీస్ ద్వారానే పంపాలని, అక్టోబర్ 1 నాటికి ప్రతి కార్యాలయం లో భౌతిక ఫైళ్లు లేకుండా పూర్తిగా డిజిటల్ విధానంలోనే కార్యకలాపాలు సాగాలని స్పష్టం చేశారు.ఏఐ ఎనేబుల్డ్ గ్రీవెన్స్ అనాలిసిస్ డాష్‌బోర్డ్ ద్వారా అర్జీల స్థితి గతులనుపరిశీలించాలన్నారు.. ధ్రువపత్రాల కోసం ప్రజలు ఏపీ డీజీ వెరిఫై యాప్‌ను ఉప యోగించుకునేలా ప్రజలకు అవగాహనకల్పించాలన్నారు. సచివాలయ,ఇతర శాఖల సిబ్బంది 'అవేర్ పోర్టల్' వినియో గిస్తూ తుఫాన్లు, భూగర్భ జలాల స్థితి గతులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఆపదల నుండి ముందస్తు రక్షణ కల్పించాలన్నారు?.సంక్షేమ పథకాల ప్రగతి ని సమీక్షిస్తూ... అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి, బ్యాంక్ లింకేజీ రుణాలు, తల్లికి వందనం, పేదల సేవలో ప్రతి నెల మొదటి వారంలో సామాజిక భద్రతా పింఛన్లు, దీపం-2 పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజాసంతృప్తి స్థాయి లను మెరుగుపరుస్తూ జిల్లాను పథకాల అమలు లో ముందంజలో నిలపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు,మరుగుదొడ్ల వసతులు సమగ్రంగా కల్పిస్తూ అనుబంధ పోషకాహార పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ అరికట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. ఐసిడిఎస్, వికలాంగుల సంక్షేమం, విద్యా శాఖ, డిఎంహెచ్ఓ సమన్వయంతో 'భవిత' కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు గంజాయి,మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించాలన్నారు. బయోచార్ ద్వారా భూసారాన్ని పెంపొందించే 'పునర్జీవం' ప్రాజెక్ట్ సమర్థ వంతంగా నిర్వహించాలన్నారు. తీర ప్రాంత రక్షణకై మడ అడవులను బలోపేతం చేయాలన్నారు ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు స్థలాల పరిశీలన వేగవంతం చేయాలని ఏపీ ఈపీడీ సీఎల్ ఇంజనీర్లను ఆ దేశించారు?. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10, జిల్లా స్థాయిలో 25 ఆర్థిక కార్య కలాపాల ప్రాజెక్టులను నెలకొల్పేందుకుఅధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. నైపుణ్య డ్రైవ్ రిజి స్ట్రేషన్లు, కౌశలం టెస్టులు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని సూచించారు.? సమావేశంలో బెస్ట్ ప్రాక్టీసెస్ పై ప్రస్తావిస్తూ రెవెన్యూ గ్రామాల సందర్శన (నెలలో 4 సార్లు) నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు...ప్రజా సంతృప్తి స్థాయిలు, పి4 కార్యక్రమాలు, భూ రిజిస్ట్రేషన్లు, విద్యుత్ సరఫరా,ఆర్టీసీ సేవలు, ఆసుపత్రి మరియు దేవాలయ సేవలపై జిల్లా కలెక్టర్ విస్తృతంగా సమీక్షించారు. ప్రజాసేవల అందుబాటులో లోపాలు ఉన్నట్లయితే అధికారులు వెంటనే సరి ది ద్దు కోవాలన్నారు.అక్షరాంధ్ర కార్యక్రమానికి సంబంధించి తరగతులనుపూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు... అక్టోబర్ 24న ప్రత్తిపాడు నియోజక వర్గంలో రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు సంజీవిని ప్రాజెక్టును ప్రారం భించనున్నారని తదుపరి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమ వుతుందని దీనికి ఇప్పటి నుండే కార్యాచరణ ప్రణాళికలు రచించి సిద్ధపర చాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిడిఓ వాసుదేవరావు, సిపిఓ త్రినాథ్, జెడిఎ రామారావు, డీఈవో రమేష్, డిపిఓ రవి కుమార్, ఐసిడిఎస్ పిడి లక్ష్మి, డి ఎం అండ్ హెచ్ ఓ కే అనిత, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి శ్రీనివాసులు, డి ఆర్ డి ఎ పిడి శ్రీనివాసరావు, మెప్మా పీడీ శైలజ, పంచాయతీరాజ్ ఎస్ ఈ రామకృష్ణారెడ్డి, డ్వామా పిడి మధుసూదన్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ మౌలిక వసతుల కల్పన పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ, మహి న్యూస్, సెప్టెంబర్ 16: స్థానిక నగరపాలక సంస్థ, పురపాలక సంఘాల పరిధి లో తాగునీటి సరఫరా, మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు), రహదారులు, వీధిలైట్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య సంస్థల అధికారులతో నిర్వహించిన సమావేశంలో నగరపాలక సంస్థ,పురపాలక సంఘాల పరిధిలో వివిధ గ్రాంట్ల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో అధికా రులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించి, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. ఫ్లోరైడ్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధులను సమర్థవంతంగానియంత్రించేందుకు సురక్షిత తాగునీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. చెత్త సేకరణ,ప్రాసెసింగ్, తాగునీటి సరఫరా వ్యవస్థలో ఉన్న గ్యాప్ లను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో పూడ్చాలని సూచించారు.ఇంటింటి నుంచి చెత్త సేకరణ వంద శాతం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.ఎక్కువగా ప్రాంతాల్లో అధికంగా చెత్త పేరుకుపోతున్న ప్రాంతాల ను గుర్తించి క్లీన్‌నెస్ టార్గెట్ యూనిట్స్ (సీ టీ యూలు) ద్వారా ప్రత్యేకంగా శుభ్ర పరిచే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ వందశాతం జరిగేలా అవసరమైన చెత్త సేకరణ వాహనాలు,సిబ్బందిని మున్సిపాలిటీలు ముందు గానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో వేసవిలో తాగునీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏలేరు ద్వారా తాగునీటి నిల్వ చెరువు లను ఎప్పటికప్పుడు నింపుతూ తగినంత నీటి నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పరిశ్రమలకు అవసరమైన నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన సందర్భాల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ఎస్టీపీలు,లెగసీ వేస్ట్ మేనేజ్ మెంట్ పై దృష్టి ఎస్టీపీల నిర్వహణను సమర్థవంతం గా చేపట్టాలని, మురుగు నీటి శుద్ధి వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. 'వేస్ట్ టు వెల్త్' కార్యక్రమాన్ని ప్రోత్సహించ డం తో పాటు లెగసీ వేస్ట్ మేనేజ్‌మెంట్,ఎస్టీపీల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ, మౌలిక సదు పాయాల కల్పన వంటి అంశాలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని వేగవంతం చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లోని ప్రజా మరుగుదొడ్ల నిర్వహణను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు.అవసరమైన చోట ప్రజా మరుగుదొడ్లను పునరుద్ధరించి, వాటి నిర్వహణ ను ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు.నిర్దేశిత రుసుము తో 'పే అండ్ యూజ్' విధానంలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమ్యూనిటీ మౌలిక వసతులు,రహదారుల నిర్మాణం,వీధిలైట్ల ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టా లని కలెక్టర్ ఆదేశించారు.వివిధ గ్రాంట్ల కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి జనవరి నాటికి పూర్తి చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించు కోవాలని తెలిపారు. మున్సిపల్, రెవెన్యూ, పరిపాలన తదితర కార్యక్రమాల అమలు, పనితీరును సమీక్షించి, మున్సిపాలిటీల పనితీరు ను మరింత మెరుగుపరచి మొదటి గ్రేడ్ స్థాయికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్ఛత హి సేవ' కార్య క్రమాలను విజయవంతం గా నిర్వహించడంలో ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు.ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, పట్టణాలు, గ్రామాల్లో పరిశు భ్రమైన వాతావరణాన్నికల్పించేందుకు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్. వి.వి.సత్య నారాయణ, ప్రజారోగ్య సంస్థల అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

మదనపల్లె, మహి న్యూస్ సెప్టెంబర్ 16: బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల అధికారులు చర్యలు చేపట్టారు. హోల్‌సేల్ వ్యాపారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరలు, నిల్వలు, సరఫరా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ధరల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



### ప్రత్యేక బియ్యం విక్రయ కౌంటర్లు

జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బియ్యం విక్రయ కౌంటర్ల ద్వారా బియ్యం విక్రయాలను పెంచాలని అధికారులు సూచించారు. ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా సచివాలయాల్లోనూ ప్రత్యేక బియ్యం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### ఉల్లిపాయలను తక్కువ ధరకు విక్రయించేలా చర్యలు

పెరిగిన ఉల్లిపాయల ధరలను నియంత్రించేందుకు జిల్లాలోని



రైతు బజార్ల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ధరకు ఉల్లిపాయలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### చక్కెర నిల్వలపై ప్రత్యేక నిఘా

చక్కెర అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, ఊహాజనిత కార్యకలాపాలను అరికట్టేందుకు నిల్వలను నిరంతరం పర్యవేక్షించి భౌతికంగా ధృవీకరించాలని ఆదేశించారు. చక్కెర డీలర్లు, యూనిట్లు తమ వివరాలను ప్రభుత్వ ఆహార నిల్వల పోర్టల్‌లో నమోదు చేసి, నిర్ణీత విధంగా నిల్వల వివరాలను క్రమం తప్పకుండా ప్రకటించాల్సి ఉంటుందని తెలిపారు.

### 400 మెట్రిక్ టన్నుల గరిష్ఠ నిల్వ పరిమితి

కేంద్ర ప్రభుత్వం 2026 ఆగస్టు 1 నుంచి నవంబర్ 30 వరకు చక్కెర డీలర్లకు గరిష్ఠంగా 400 మెట్రిక్ టన్నుల నిల్వ పరిమితిని నిర్దేశించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. నెలకు సగటున 10 మెట్రిక్ టన్నులకు పైగా చక్కెర వినియోగించే భారీ వినియోగదారులు 15 రోజుల వినియోగ అవసరానికి మించి చక్కెర నిల్వ చేయకూడదని స్పష్టం చేశారు. నిర్దేశిత పరిమితికి మించి నిల్వలు ఉన్నట్లు గుర్తిస్తే అత్యవసర వస్తువుల చట్టం--1955, చక్కెర నియంత్రణ ఉత్తర్వు--2025తో పాటు వర్తించే ఇతర చట్టాల ప్రకారం తక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. రెవెన్యూ, పౌరసరఫరాలు, న్యాయ కొలతల శాఖల ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది చక్కెర డీలర్లు, వ్యాపారులు, భారీ వినియోగదారులు, ఇతర ప్రధాన నిల్వదారుల వద్ద భౌతిక తనిఖీలు నిర్వహించి నిల్వలను ధృవీకరించాలని ఆదేశించారు.

## ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ఆసుపత్రులపై కఠిన చర్యలు

### వైద్య సేవల్లో నిర్లక్ష్యం, అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు: జిల్లా కలెక్టర్



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 16: ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో నమోదైన ఆసుపత్రులు రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించినా, రోగుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీలో నమోదైన ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదులపై బుధవారం కడప కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా క్రమశిక్షణ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకం కింద వచ్చే రోగులకు నిబంధనల ప్రకారం వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించడం, రోగుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేయడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత ఆసుపత్రులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యుగంధర్, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డా. బాలాంజనేయులు, ఇన్‌చార్జి డీసీహెచ్ఎస్ డా. రియాజ్, మేనేజర్ రమేష్ బాబు, సంబంధిత ఆసుపత్రుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్: కేసీఆర్ ఫాంహౌస్‌పై విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కేసీఆర్‌కు వెంటనే నోటీసులు ఇవ్వాలన్న సీఎం రేవంత్.. విచారణలో ప్రభుత్వ భూమి అని తేలితే దళితులకు పంచుతామన్నారు. కేసీఆర్ ఫాంహౌస్‌లో 340 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని రేవంత్ పేర్కొన్నారు. "కల్వకుంట్ల కుటుంబానికి 440 ఎకరాల భూమి ఉంది. ఉద్యమాన్ని, ధరణిని అడ్డుపెట్టుకుని భూ దోపిడీ చేశారు. ఫాంహౌస్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచుతా. 27 ఎకరాల ఉండాల్సిన కేసీఆర్ దంపతులకు 67 ఎకరాల భూమి ఉంది. హిమాన్షు పేరు మీద 44.6 ఎకరాల భూమి ఉంది. ..రామలింగరాజు కంపెనీల నుంచి కల్వకుంట్ల వారికి భూములు బదిలీ అయ్యాయి. ఫిరంగి కాల్వ భూములు ఎలా పొందారో కూడా చెబుతా. దాదాపు 700 ఎకరాలు ఫాంహౌస్ పరిధిలో ఉంది. 30 రోజుల్లో ఫాంహౌస్ భూములు స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతాం" అని రేవంత్ తెలిపారు. "కేసీఆర్ కుటుంబం లక్ష కోట్ల భూ దోపిడీ చేసింది. కేసీఆర్ భూ దోపిడీపై విచారణ జరగాల్సిందే. విచారణకు సిట్‌కు అప్పగిస్తున్నాం. ఇప్పటివరకు పార్ట్-1 మాత్రమే చెప్పా. బడ్జెట్ సెషన్‌లో పార్ట్-2 ఉంది" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT.15-603/1, RAJU ROAD, KAMAL NAGAR, ANANTHAPURAMU, ANDHRA PRADESH - 515001.PRINTED AT VSAR PUBLICATIONS 91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL.. RNI NO : APTEL/26/A7631. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com